క్లుప్తంగా

క్రీడలతో మానసికోల్లాసం

మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్యగౌడ్



బూర నర్సయ్యగౌడ్‌ను సన్మానిస్తున్న గౌడ సంఘం నాయకులు

ఇబ్రహీంపట్నం రూరల్: క్రీడలతో మానసికోల్లాసం చేకూరుతుందని మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్యగౌడ్ అన్నారు. ఆదిబట్ల మున్సిపాలిటీ పరిధిలోని కొంగరకలాన్‌లో కొంగరకలాన్ ప్రీమియం లీగ్(కేపీఎల్)పేరుతో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నర్సయ్యగౌడ్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరు క్రీడల్లో రాణించాలని సూచించారు.

కాటమయ్య పూజల్లో బూర నర్సయ్య

మున్సిపాలిటీ పరిధిలోని కొంగరకలాన్‌లో కాటమయ్య ఉత్సవాలు జరుగుతున్నాయి. శనివారం ఆయన కాటమయ్యకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలోటీపీసీసీ ప్రధాన కార్యదర్శి శివకుమార్, పొట్టి రాములు, వీర స్వామి, నీళ్ల హరిదాసు పాల్గొన్నారు.

ఆలయాభివృద్ధికి నిరంతర సహకారం

తలకొండపల్లి: వేంకటేశ్వర ఆలయాభివృద్ధికి కృషి చేస్తానని సంఘసంస్కర్త, ఆధ్యాత్మిక వేత్త కానుగుల యాదగిరి అన్నారు. మండల పరిధిలోని దేవుని పడకల్‌లోని వేంకటేశ్వర ఆలయ గర్భగుడిలో గ్రామానికి చెందిన యాదగిరి రూ.26వేల విలువైన గ్రిల్స్ ఏర్పాటు చేశారు. శనివారం సర్పంచ్ శ్రీశైలంతో కలిసి గ్రిల్స్‌ను పరిశీలించి ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఆయన్ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీశైలం, పూజారి రామాచారి, రైతుసంఘం నాయకుడు కృష్ణగౌడ్, మోహన్‌రెడ్డి, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

మైసమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

కడ్తాల్: దశాబ్ది ఉత్సవాల సందర్భంగా మైసిగండి మైసమ్మ ఆలయంలో ఆలయ నిర్వాహకులు శనివారం ప్రత్యేక పూజలు చేశారు. రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ స్నేహలత, ఆలయ ట్రస్టీ శిరోలి, అర్చకులు యాదగిరి స్వామి, సిబ్బంది చంద్రయ్య, దేవేందర్ తదితరులు ఉన్నారు.

పాడిరైతుకు ఆర్థికసాయం

ఆమనగల్లు: మండల పరిధిలోని మేడిగడ్డతండాలో రైతు భీమకు చెందిన పాడి ఆవు ఇటీవల మృతి చెందింది. జీవనాధారమైన ఆవు మృతి చెందడంతో భీమ ఆందోళన చెందాడు. దీంతో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి శనివారం బాధితుడికి రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మల్లేశ్, నాయకులు మల్లేశ్, కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లతో సత్వర న్యాయం

ఇబ్రహీంపట్నం సీనియర్ సివిల్ న్యాయమూర్తి శ్రీదేవి



మాట్లాడుతున్న శ్రీదేవి

ఇబ్రహీంపట్నం రూరల్: కక్షి దారులకు రాజీ మార్గమే రాజమార్గమని ఇబ్రహీంపట్నం సీనియర్ సివిల్ న్యాయమూర్తి శ్రీదేవి అన్నారు. శనివారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని వైష్ణవి ఫంక్షన్ హాల్‌లో లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజలకు సత్వర న్యాయం కోసం లోక్ అదాలత్‌లు ఉపయోగపడతాయన్నారు. కోర్టుల చుట్టూ తిరిగి ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందులు పడకుండా లోక్‌అదాలత్‌లను ఉపయోగించుకోవాలని సూచించారు. అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి నాగరాజు, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి యశ్వంత్ సింగ్, సీఐలు రామకృష్ణ, రవికుమార్, లోక్ అదాలత్ సభ్యుడు శ్రీనివాస్‌కుమార్, సీహెచ్ రవి, నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ప్రతిష్ఠాపనోత్సవం

ఆలయాభివృద్ధికి రూ.75వేల విరాళం

తలకొండపల్లి: ఎల్లమ్మ తల్లి ఆలయాభివృద్ధికి కృషి చేయనున్నట్లు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాసుయాదవ్ అన్నారు. మండల పరిధిలోని వెల్జాల్‌లో ఎల్లమ్మ దేవాలయంలో శనివారం అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన, ధ్వజస్తంబ ప్రతిష్ఠాపన మహోత్సవాలకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఆలయాభివృద్ధికి రూ.75 వేల ఆర్థికసాయం అందజేశారు. ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సహకారంతో ఆలయ నిర్వాకులు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు ఎండీ ముజీబర్ రహ్మాన్, గిరి, వెంకటేశ్, లక్ష్మీ, ఆరీఫ్, రాఘవేందర్‌రెడ్డి, భరత్, శివ, విజయ్, మహేశ్, నారాయణ, విష్ణువర్ధన్, వెంకటయ్య పాల్గొన్నారు.

‘బడి బాటతో’ నూతన అడ్మిషన్లు

- ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం కృషి
- ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్



కడ్తాల్: బడిబాట ర్యాలీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, నాయకులు

కడ్తాల్: ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఎంపీపీ కమ్లీమోత్యానాయక్, జెడ్పీటీసీ సభ్యుడు దశరథ్‌నాయక్, ఎంఈఓ సర్దార్‌నాయక్‌తో కలిసి ఆయన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రూ.7,500 కోట్ల నిధులతో మన ఊరు–మన బడి కార్యక్రమం ద్వారా పాఠశాలలను తీర్చిదిద్దడం, మౌలిక వసతులు కల్పించామన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులచే మెరుగైన విద్యాబోధన కొనసాగుతోందన్నారు. ఈ నెల 17వరకు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించి, బడీడు చిన్నారులను ప్రభుత్వ పాఠశాలలో చేర్చి విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ ఆనంద్, సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్, సర్పంచ్ , రైతు బంధు మండల కోఆర్డినేటర్ వీరయ్య, ఉప సర్పంచ్ రామకృష్ణ, నోడల్ అధికారి జంగయ్య, ఉపాధ్యాయులు చంద్రమోహన్ రాధాకృష్ణారెడ్డి, శ్రీనివాసచారి తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేటుకు దీటుగా ఉచిత విద్య

తలకొండపల్లి: ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని ప్రధానోపాధ్యాయుడు శంకర్ అన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణం, విశాలమైన గదులు, బోధనకు సరిపడు ఉపాధ్యాయులతో, కార్పొరేట్‌కు దీటుగా ఉచిత విద్య అందిస్తున్నామన్నారు. మండల పరిధిలోని ఖానాపూర్, కర్కాస్‌తండాల్లో హెచ్‌ఎం శంకర్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు శనివారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రధాన కూడళ్ల మీదుగా ర్యాలీ నిర్వహించారు. కరపత్రాలతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రవి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

ఇబ్రహీంపట్నం రూరల్: ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని పీఆర్టీయూ మండల అధ్యక్షుడు వర్కాల పరమేశ్ తెలిపారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని ఆదిబట్ల మున్సిపాలిటీ కేంద్రంలో ఇంటింటికి బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వం పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, దుస్తులు అందజేస్తామన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తోరణాలు.. ప్రత్యేక పూజలు

యాచారం: గ్రామాల్లో శనివారం బడిబాట కార్యక్రమం ప్రారంభించారు. పాఠశాలలకు మామిడాకుల తోరణాలు కట్టి, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఉపాధ్యాయులు గ్రామాల్లో ర్యాలీగా బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని తల్లిదండ్రులను కలిసి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య, మధ్యాహ్న భోజనం, పుస్తకాలు అందజేస్తామని తెలిపారు. నందివనపర్తి, నక్కర్తమేడిపల్లి, యాచారం, చింతపట్ల తదితర గ్రామాల్లో బడిబాట కార్యక్రమం పండుగలా జరిగింది.



యాచారం: నందివనపర్తిలో బడిబాట ర్యాలీ



తలకొండపల్లి: కర్కాస్‌తండాలో ఉపాధ్యాయుల ఇంటింటి ప్రచారం

దేశానికే తలమానికం తెలంగాణ

ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

తుర్కయంజాల్: సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే తలమానికంగా నిలుస్తోందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన మున్సిపాలిటీ పరిధిలోని మన్నెగూడ ఎస్‌ఎస్‌ఆర్ నగర్ నుంచి ఎం.ఎం.కుంట వరకు బీటీ రోడ్డు విస్తరణ పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనురాధతో కలిసి ప్రారంభించారు. రాగన్నగూడలోని రాఘవేంద్ర నగర్‌కాలనీలో సీవరేజ్ వాటర్, డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, రైతు బంధు జిల్లా అధ్యక్షుడు వంగేటి లక్ష్మారెడ్డి, కమిషనర్ సాబేర్ అలీ, నాయకులు లక్ష్మారెడ్డి, శ్రీశైలం, సుదర్శన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చెరువు పరిరక్షణకు కట్టుబడి ఉన్నాం

మాసబ్ చెరువు పరిరక్షణకు కట్టుబడి ఉన్నామని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి తెలిపారు. శనివారం మాసబ్ చెరువు పరిరక్షణ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను కలిసి చెరువులో చేపడుతున్న అక్రమ నిర్మాణాలు, మట్టి డంప్ గురించి వివరించారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే త్వరలోనే చెరువును పరిశీలించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు పరిరక్షణ సమితి అధ్యక్షుడు బచ్చిగళ్ల రమేశ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు యాదిరెడ్డి, వంశీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



తుర్కయంజాల్: అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

ఆ ఎంపీని అరెస్టు చేయాలి

డీవైఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి జగన్

ఇబ్రహీంపట్నం రూరల్: రెజ్లర్లను లైంగికంగా వేధించిన బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషన్‌ను వెంటనే అరెస్టు చేయాలని డీవైఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి పి.జగన్ డిమాండ్ చేశారు. శనివారం ఇబ్రహీంపట్నంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మహిళలను గౌరవించలేని ప్రభుత్వాన్ని గద్దెదించాలని పిలుపునిచ్చారు. దేశ వ్యాప్తంగా డీవైఎఫ్‌ఐ పోరాటం చేస్తుందని హెచ్చరించారు .

సంక్షేమ పథకాలు వినియోగించుకోవాలి



చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్సీ నారాయణరెడ్డి

ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

ఆమనగల్లు: అర్హులంతా సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శనివారం ఆయన సీఎంఆర్‌ఎఫ్ నుంచి బాధితులకు మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎంఆర్‌ఎఫ్ పేదలకు వరంలా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో కొండల్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, జగన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రిలో మంత్రి జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేసిన మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు

ఆమనగల్లు: పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో శనివారం రాష్ట్ర వైద్య,ఆరోగ్యశాఖామంత్రి హరీశ్‌రావు జన్మదిన వేడుకలను తెలంగాణ మెడికల్ పబ్లిక్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకు కట్ చేసి పంపిణీ చేశారు. ఆస్పత్రి ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సాయిరెడ్డి, వైద్యాధికారి జయశ్రీ,, సిబ్బంది తిరుపతిరెడ్డి, ఏసుమణి, ఎక్సిబా, మారతమ్మ, హనుమంత్, వెంకటయ్య, సురేశ్, ఆనంద్, రమేశ్, పవన్, కళమ్మ, సుశీల, సలీమ తదితరులు పాల్గొన్నారు.

‘దశాబ్ది’లో రైతు దినోత్సవం

- రైతుల సంక్షేమానికి బీఆర్ఎస్ పెద్దపీట
- ఎమ్మెల్యేలు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, జైపాల్ యాదవ్



ఇబ్రహీంపట్నం రూరల్: ఉప్పరిగూడ రైతువేదికకు ఎడ్లబండిపై వెళ్తున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం రూరల్: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం రైతు దినోత్సవ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అన్ని క్లస్టర్ల పరిధిలోని కర్షకులతో సమావేశాలు నిర్వహించారు. మండల పరిధిలోని ఉప్పరిగూడ, ముకునూర్ గ్రామాల్లో రైతు దినోత్సవాలకు ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఎడ్ల బండిపై రైతు వేదిక భవనం వద్దకు చేరుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా రైతుల సంక్షేమానికి పాటుపడ్డామని తెలిపారు. 9 ఏళ్ల కాలంలో వ్యవసాయ రంగంలో తెలంగాణ సాధించిన విజయాలు, ఉచిత విద్యుత్, రైతు బంధు, రైతు బీమా తదితర పథకాల విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు క్యామ మల్లేశ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, రైతు సమన్వయ సమితి జిల్లా కన్వీనర్ లక్ష్మారెడ్డి, ఆర్డీఓ వెంకటాచారి, సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు రాంరెడ్డి, ఎంపీపీ కృపేష్, వైస్ ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి, ఉప సర్పంచ్ నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర పథకాలు దేశానికే ఆదర్శం

అబ్దుల్లాపూర్‌మెట్: దశాబ్ది ఉత్సవాల సందర్భంగా మండల కేంద్రంలోని శనివారం రైతు దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే మంచిరెడ్డికిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటాచారి, రైతు బంధు జిల్లా కోఆర్డినేటర్ లక్ష్మారెడ్డి, సహకార సంఘం చైర్మన్ విఠల్‌రెడ్డి, ఎంపీపీ రేఖా, తహసీల్దార్ అనితారెడ్డి, రైతుబంధు మండల కోఆర్డినేటర్ బలదేవ్‌రెడ్డి, రైతుబంధు గ్రామ కోఆర్డినేటర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

సాగునీటి రంగానికి అధిక నిధులు

తలకొండపల్లి: రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి రంగానికి అధిక ప్రాధాన్యతను ఇచ్చి పెద్ద మొత్తంలో నిధులు కేటాయిస్తోందని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసి నూతన ప్రాజెక్టుల నిర్మాణం చేపడుతోందన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం నిర్వహించిన రైతుదినోత్సవంలో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ మండల కేంద్రంతో పాటు, రాంపూర్, గట్టుఇప్పలపల్లి గ్రామాల్లో పర్యటించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు సంక్షేమాభివృద్ధి పథకాలను వివరించారు. గట్టుఇప్పలపల్లిలో రైతు వేదికను ప్రారంభించారు. తెలంగాణ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో రైతులు సుభిక్షంగా ఉన్నారన్నారు. అనంతరం ఉత్తమ రైతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్‌రెడ్డి, రైతుబంధు మండల కోఆర్డినేటర్ నర్సింహ, ఏఓ రాజు, వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్ విండో సీఈఓ ప్రతాప్‌రెడ్డి, సర్పంచ్‌లు లలితమ్మ, శ్యాంసుందర్‌రెడ్డి, జయమ్మ, వెంకటయ్య, జ్యోతయ్య, ఉప సర్పంచ్‌లు అనిల్, మోహన్‌రెడ్డి, వెటర్నరీ సిబ్బంది, ఇరిగేషన్ సిబ్బంది, ఏఈఓలు తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికి పెద్దపీట:

తుర్కయంజాల్: రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికే పెద్దపీట వేస్తుందని డీసీసీబీ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య అన్నారు. తెలంగాణ అవతరణ, దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అబ్దుల్లాపూర్‌మెట్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన రైతు వేదిక తుర్కయంజాల్ రైతు సేవా సహకార సంఘం నుంచి పెద్ద ఎత్తున రైతులు తరలివెళ్లారు. సత్తయ్య జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు డైరెక్టర్ సంజీవ రెడ్డి, సంఘం సెక్రటరీ వై.రాందాసు తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతలకు అండగా ప్రభుత్వం

మంచాల: అన్నదాతలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం నిలుస్తోందని మంచాల ఎంపీపీ నర్మద అన్నారు. శనివారం మండల పరిధిలోని మంచాల, ఆరుట్ల, బోడకొండ గ్రామాల్లో రైతు దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్, రైతుబీమా, రుణ మాఫీ తదితర అంశాలపై రైతలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి రంగారావు, పీఏసీఎస్ చైర్మన్ పుల్లారెడ్డి, వైస్ చైర్మన్ యాదయ్య, సర్పంచ్‌లు జగన్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, పాండు, వినోద, అలివేలు, పద్మ, ఎంపీటీసీ సభ్యులు సుకన్య, అనిత, రైతు బంధు జిల్లా సభ్యులు జంగారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జానీ పాషా, తహసీల్దార్ అనిత, ఎంపీడీఓ శ్రీనివాస్, మండల వ్యవసాయాధికారులు జ్యోతి శ్రీ, స్వాతి, లింగస్వామి, పావని, మంచాల సహకార సంఘం బ్యాంకు సీఈఓ శ్రీనివాస్ వివిధ గ్రామాల రైతు సంఘం నాయకులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

పండుగలా రైతు దినోత్సవం

యాచారం: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు శనివారం మండల పరిధిలోని యాచారం, చౌదర్‌పల్లి, మాల్, నందివనపర్తి, నక్కర్తమేడిపల్లి గ్రామాల్లో రైతు వేదికల వద్ద రైతు దినోత్సవాలు పండుగలా జరిగాయి. రైతు వేదికల ముందు మహిళా రైతులు రంగు, రంగుల ముగ్గులు వేసి, పచ్చటి తోరణాలు, మామిడి ఆకులు, పూలతో అలంకరించారు. కేసీఆర్ సర్కార్ హయాంలో రైతు బంధు, రైతు బీమా, వ్యవసాయ పంటలకు రుణ మాఫీ, ఉచిత విద్యుత్, సాగు నీటి జలాలు వంటి పథకాలపై అధికారులు, ప్రజాప్రతినిధులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొప్పు సుకన్య, జెడ్పీటీసీ సభ్యురాలు చిన్నోళ్ల జంగమ్మ, పీఏసీఎస్ చైర్మన్ తోటిరెడ్డి రాజేందర్‌రెడ్డి, సీఐ లింగయ్య, ఎంపీడీఓ విజయలక్ష్మీ, ఉప తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి

కడ్తాల్: రైతు సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మండల కేంద్రంతో పాటు, మండల పరిధిలోని ముద్విన్, రావిచేడ్, మక్తమాదారం వ్యవసాయ క్లస్టర్‌లలో రైతు దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద నిర్వహించిన రైతు దినోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, వ్యవసాయ శాఖ ప్రత్యేక కమిషనర్ హనుమంతు జెండాగే ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వ్యవసాయ శాఖ ప్రత్యేక కమిషనర్ హనుమంతు జెండాగే మాట్లాడుతూ.. రైతుబంధుతో పేదలకు పెట్టుబడి సాయం చేకూరుతుందన్నారు. రైతులతో కలిసి మండల కేంద్రంలో ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కమ్లీమోత్యానాయక్, జెడ్పీటీసీ సభ్యుడు దశరథ్‌నాయక్, వైస్ ఎంపీపీ ఆనంద్, సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్‌గుప్తా, సర్పంచ్‌లు లక్ష్మీనర్సింహారెడ్డి, సేవ్యానాయక్, భాగ్యమ్మ, రైతు బంధు మండల కోఆర్డినేటర్ వీరయ్య, రైతుబంధు గ్రామ అధ్యక్షుడు నర్సింహ, ఉప సర్పంచ్ రామకృష్ణ, ఎంపీటీసీ సభ్యుడు లచ్చిరామ్‌నాయక్, కోఆప్షన్ సభ్యుడు జహంగీర్‌బాబా, తహసీల్దార్ మురళీకృష్ణ, ఎంపీవో రామకృష్ణ, ఏవో శ్రీలత, ఏఈఓ స్వాతి, రమణ నాయకులు, రైతులు ఉన్నారు.

ఆదర్శనీయుడు సీఎం కేసీఆర్

ఆమనగల్లు: రైతుల సంక్షేమం కోసం వినూత్న పథకాలు అమలు చేస్తూ సీఎం కేసీఆర్ ఆదర్శంగా నిలిచారని డీసీసీబీ డైరెక్టర్, సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేశ్ అన్నారు. పట్టణంలోని రైతువేదిక భవనంలో దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం రైతు దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాల గురించి అధికారులు వివరించారు. ఈ సందర్భంగా పలువురు రైతులను గంప వెంకటేశ్‌గుప్త సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య, మార్కెట్ కార్యదర్శి సరోజ, వ్యవసాయాధికారి అరుణకుమారి, మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్, ఏఈఓ రాణి తదితరులు పాల్గొన్నారు. మండలంలోని రాంనుంతల, ఆకుతోటపల్లి, పోలెపల్లి గ్రామాలలోని రైతువేదిక భవనాలలో రైతు దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాలలో ఎంపీపీ అనిత, జెడ్పీటీసీ సభ్యురాలు అనురాధ, ఎంపీటీసీ సభ్యులు కుమార్, సరితనాయక్, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ నారాయణ, తహసీల్దార్ జ్యోతి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్‌లు సోన శ్రీనునాయక్, బలరాం, రజిత పాల్గొన్నారు.

ప్రభుత్వసాయం మరువలేనిది

మంచాల: రాష్ట్ర ప్రభుత్వం రైతులకు చేస్తున్న మేలు మరువలేనిదని యునైటెడ్ క్రిస్టియన్స్ పాస్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి గోనె సాల్మోన్‌రాజ్ అన్నారు. రైతు దినోత్సవం సందర్భంగా శనివారం మండల పరిధిలోని చిత్తపూర్‌లో రైతులను పొలం వద్ద కలుసుకుని ప్రభుత్వ నుంచి అందిన సాయం గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రాజు, ప్రకాశ్‌ప్రమోద్ విల్సన్ తదితరులు పాల్గొన్నారు.



తలకొండపల్లి: గట్టుఇప్పలపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్



కడ్తాల్: మాట్లాడుతున్న వ్యవసాయ శాఖ ప్రత్యేక కమిషనర్ హనుమంతు జెండాగే



ఆమనగల్లు: ఆదర్శరైతులను సన్మానిస్తున్న డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా



యాచారం: మాట్లాడుతున్న ఎంపీపీ కొప్పు సుకన్య